“హజ్ మరియు ఉమ్రాలను వరుసగా చేయండి, ఎందుకంటే అవి ఇనుము, బంగారం మరియు వెండి నుండి మలినాలను తుడిచిపెట్టినట్లే దారిద్ర్యాన్ని మరియు పాపాలను తరిమివేస్తాయి. స్వీకరించబడిన హజ్కు స్వర్గం తప్ప వేరే ప్రతిఫలం లేదు.“

అబ్దుల్లాహ్ ఇబ్నె మస్’ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “హజ్ మరియు ఉమ్రాలను వరుసగా చేయండి, ఎందుకంటే అవి
ఇనుము, బంగారం మరియు వెండి నుండి మలినాలను తుడిచిపెట్టినట్లే దారిద్ర్యాన్ని
మరియు పాపాలను తరిమివేస్తాయి. స్వీకరించబడిన హజ్కు స్వర్గం తప్ప వేరే ప్రతిఫలం
లేదు.“
[ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ, అన్నసాయీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) హజ్ మరియు ఉమ్రాలను వీలైనంత వరకు అంతరాయం లేకుండా దగ్గరగా (అంటే రెండింటి మధ్య ఎక్కువ కాలయాపన లేకుండా) ఆచరించాలని ప్రోత్సహించారు. ఎందుకంటే వాటిని ఆచరించడం పేదరికాన్ని మరియు పాపాలను తొలగించే సాధనంగా ఉపయోగపడుతుంది; అలాగే వాటి ప్రభావాన్ని హృదయం పై నుండి తొలగిస్తుంది; ఏ విధంగానైతే కమ్మరి కొలిమి తిత్తులు ఊదడం వల్ల ఇనుము నుండి మలినాలు మరియు ఇతర లోహాలు తొలగిపోతాయో.

http://www.sunnah.global/hadeeth/te/show/65627